నిజాయితీ చాటుకున్న యువకుడు

మురళికి పర్సును అందిస్తున సీఐ రవికుమార్

చెన్నూర్ టౌన్, మార్చి 9 : చెన్నూర్ పట్టణానికి చెందిన కమ్మల మురళి తన కుటుంబంతో శుక్రవారం రాత్రి స్థానిక కేసీఆర్ పార్కుకు వచ్చాడు. అక్కడే తన పర్సును పోగొట్టుకున్నాడు. అందులో రూ.10 వేలున్నాయి. అదే పార్కులో ఎర్రగుంటపల్లికి చెందిన బొడ్డు రాజేశ్‌కు పర్సు దొరికింది. తీసుకెళ్లి పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవికుమార్‌కు అందజేశాడు. దీంతో రాజేశ్‌ను సీఐ అభినందించారు. ఆ పర్సును బాధితుడైన కమ్మల మురళికి అందజేశారు. రాజేశ్‌కు మురళి కృతజ్ఞతలు తెలిపాడు.

లేగదూడను కాపాడిన యువకులు

బెల్లంపల్లి, మార్చి 9 : మురుగుకాలువలో పడిన లేగదూడను టేకులబస్తీ యువకులు కాపాడారు. మురుగు కాలువలో లేగదూడ పడడాన్ని గమనించిన కొడిపెల్లి కార్తీక్, కొమిరెడ్డి బాలకృష్ణ కాలువపైన ఉన్న పైభాగాన్ని తొలగించారు. అందులోని లేగదూడను బయటకు తీసుకువచ్చారు. బజార్ ఏరియా మెయిన్‌రోడ్డు వద్ద ఉన్న తల్లి దగ్గరకు చేర్చారు. యువకులను స్థానికులు అభినందించారు.

నేడు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ఆసిఫాబాద్ టౌన్, మార్చి 9: సాంఘిక సంక్షేమ గురుకులాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రుక్మాపూర్ సైనిక్ స్కూల్(సీబీఎస్ఈ)లో ఆరోతరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించనున్న సైనిక్ స్కూల్ సెట్-2024 కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక సాంఘిక సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ (సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్) శ్రీనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All
కోర్టు కేసులు
★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, జనిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బోనాలు సమర్పించి..పట్నాలు వేసి..

- కత్తెరశాల మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల పూజలు
- శివాలయాల్లో రెండో రోజు భక్త జన సందడి
- పెద్దపేటలో ఘనంగా పావురాజేశ్వరుడి జాతర

చెన్నూర్ రూరల్ : కత్తెర శాల మల్లన్న ఆలయంలో పట్నాలు వేస్తున్న ఒగ్గు పూజారులు, భక్తులు దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

చెన్నూర్ రూరల్, మార్చి 9: శివరాత్రి పండుగను పురస్కరించుకొని మండలంలోని కత్తెరశాల గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయంలో రెండవ రోజు జాతర కొనసాగింది. శనివారం భక్తులు బోనాలతో వచ్చి నైవేద్యాలు సమర్పించి, ఒగ్గు పూజారులతో పట్నాలు వేశారు. భక్తులకు ఈవో రవి ఆధ్వర్యంలో వసతులు కల్పించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. చెన్నూర్ సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం కూడా ఆలయంలో పట్నాలు, బోనాలతో భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని ఈవో తెలిపారు.

జిల్లెడలోని మల్లికార్జున స్వామి ఆలయంలో..

వేమనపల్లి,మార్చి 9 : జిల్లెడలోని మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు బోనాలతో వచ్చి నైవేద్యాలు సమర్పించి ఒగ్గు కళాకారులతో పట్నాలు వేశారు. అనంతరం ఆలయ ఆవరణలో దాతలు అన్నదానం చేశారు..

వైభవంగా శివపార్వతుల కల్యాణం

మంచిర్యాల ఏసీసీ, మార్చి 9 : పట్టణంలోని విశ్వనాథ స్వామి ఆలయంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు హాజరై కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ముక్త రవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపేటలో ఘనంగా పావురాజేశ్వరుడి జాతర

దండేపల్లి, మార్చి9 : దండేపల్లి మండలంలోని పెద్దపేట గ్రామ సమీపంలో పావురాజేశ్వరుడి(పావురాయుడి)జాతర శనివారం ఘనంగా జరిగింది. మహాశివరాత్రి మరుసటి రోజు నిర్వహించే ఈ జాతరకు యాదవులు కుటుంబ సమేతంగా వచ్చారు. బోనాలు వండి స్వామివారికి సమర్పించారు. బంగారం(బెల్లం)తో తులాభారం వేశారు. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల తలనీలాలు సమర్పించారు. జాతరలో వెలసిన దుకాణాల వద్ద సందడి నెలకొన్నది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు.

కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో..

జన్నారం, మార్చి 9 : మండల కేంద్రంలోని పొనకల్ గ్రామ శివార్‌లోని వీర్లగుట్టపైన గల శ్రీకేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం అధ్యక్షుడు ఎంఆర్ నర్సింగరావు, సీహెచ్ నర్సయ్య, ఎస్ కొండయ్య, పూజారి భూమయ్య, భక్తులు పాల్గొన్నారు.

తాండూర్ మండలంలో..

తాండూర్, మార్చి 9 : తాండూర్‌లో శివాలయం, ఐబీలోని భక్తాంజనేయ శివపంచాయతన ఆలయం, అచ్చలాపూర్ శివాలయం, అచ్చలాపూర్ గ్రామ సమీపంలోని పురాతన ఆలయం సన్యాసి మఠం వద్ద ఆయా ఆలయాల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను ఊరేగించి ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు కమనీయంగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

దండేపల్లి : పెద్దపేటలో పావురాజేశ్వరుడి ఆలయం వద్ద భక్తుల సందడి

జన్నారం : కేతేశ్వర కంకాలమ్మ ఆలయంలో శివ పార్వతుల కల్యాణం

మంచిర్యాల ఏసీసీ : కల్యాణోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

అధికారులకు సన్మానం

మున్సిపల్ కమిషనర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

మందమర్రి, మార్చి 9: ఇటీవల బాధ్యతలు చేపట్టిన మందమర్రి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌ను సీపీఐ, ఏఐటీయూసీ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు రామగిరి లక్ష్మణ్, సలేంద్ర సత్యనారాయణ, భీమనాధుని సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్, దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కన్నెపల్లి, మార్చి 9 : కన్నెపల్లి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శనివారం అన్నదానం చేశారు. ప్రతి శనివారం అన్నదానం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అన్నదానం ఆలయ కమిటీ సభ్యులు

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తాండూర్: తంగల్లపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సిరంగి శంకర్, నాయకులు

తాండూర్, మార్చి 9 : మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీ పరిధి తంగళ్లపల్లి 3వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 4 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఎంపీటీసీ సిరంగి శంకర్, నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కడారి రత్నాకర్‌రావు, నాయకులు కామని శ్రీనివాస్, మోమిన్ అలీ, ఇందూరి గట్టన్న, సాలిగామ మల్లేశ్, మైదం అనిల్, అడప నవీన్, ఆదంఖాన్, మినుగు తిరుపతి, రాజేశ్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, మార్చి 9 : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పట్టణంలోని 23వ వార్డు బూడిదగడ్డ బస్తీలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ సతీమణి జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బస్తీ మహిళలతో కలిసి కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు.

క్రీడల్లో యువత నైపుణ్యం సాధించాలి

- మందమర్రి సీఐ శశీధర్ రాజు

క్రీడాకారులతో మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్

మందమర్రి, మార్చి 9: యువత క్రీడల్లో నైపుణ్యం సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని మందమర్రి సీఐ శశీధర్ రాజు, ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. మంచిర్యాల దండేపల్లి మండలం పాత మామిడిపల్లికి చెందిన గుడికందుల అనిల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఊరు రామకృష్ణాపూర్ మైదానంలో శనివారం నిర్వహించిన పట్టణ స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట అనిల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడా కారులకు టీ షర్టులను పంపిణీ చేసిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేటపుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేశ్, పోటీల నిర్వాహకులు గుడికందుల రమేశ్, ముడారపు శేఖర్, గుడికందుల మధూకర్, గుడికందుల మహేశ్, ముడారపు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

దండేపల్లి, మార్చి9 : కొండగట్టు అంజన్న దర్శనం కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్ వద్ద ప్రమాదానికి గురైన మండలంలోని మేదరిపేటకు చెందిన 11మంది క్షతగాత్రులను నాయకులు జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో స్థానిక నాయకులు శనివారం పరామర్శించారు.

మెరుగైన వైద్య సేవలందించాలి : ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

కొండగట్టు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఫోన్‌లో ఆదేశించారు. పరామర్శించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం త్రిమూర్తి, ఎంపీటీసీ కొంగ ల నవీన్‌కుమార్, నాయకులు రాజే శ్, శ్రీనివాస్, రాకేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న నాయకులు

ఇంటి పన్నుల వసూళ్లు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

పారిశుధ్య పనులను నిర్లక్ష్యం చేయద్దు

- తాండూర్ ఎంపీడీవో పీ శ్రీనివాస్

తాండూర్, మార్చి 9 : పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని ఎంపీడీవో పీ శ్రీనివాస్ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ ఎంపీడీవో సందర్శించి మొక్కలను పరిశీలించారు. మొక్కలు షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని, జర్మినేషన్ రాని వాటి స్థానంలో కొత్త మొక్కలు పెట్టాలని సూచించారు. అనంతరం తాండూర్ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బందితో వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేశారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కిష్టంపేటలో ఎంపీవో సత్యనారాయణ పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తపాస్ కుమార్, బాపు రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఐదేండ్లలో అర్హులందరికీ ఇండ్లు

- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు
- రూ. 5.60 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- నస్పూర్‌లో రూ.4.3 కోట్ల పనులకు శంకుస్థాపన

శ్రీరాంపూర్ : నస్పూర్ 15, 16వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాల టౌన్ : స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మంచిర్యాలటౌన్, మార్చి 9: వచ్చే ఐదేండ్లలోపు మంచిర్యాల నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీలో రూ. 5.60 కోట్లతో చేపట్టే 110 అభివృద్ధి పనులకు ఆయన శనివారం రంగంపేట, గోపాల్‌వాడలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పీఏస్సార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు మంచి నీళ్లు ఇస్తానని చెప్పానని, గెలిచాక నెలరోజుల్లోనే నీరిచ్చానని గుర్తుకు చేశారు. దీంతో 15 ఏళ్ల సమస్యను పరిష్కరిస్తామని ఇంకా ఎక్కడైనా చిన్నచిన్న సమస్యలుంటే రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. రంగంపేటను గతంలో నాయకులు దత్తత తీసుకున్నారని, అయినా అభివృద్ధి చెందలేదని తెలిపారు. తాను గెలిచాక ముందుగా రూ. 41 లక్షలతో సీసీ రోడ్డు వేస్తున్నానని, మరో రూ. 20 లక్షలతో పాఠశాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రంగంపేటలో ఎస్సీ, ఎస్టీలు ఉంటారని, మొదటి లిస్టులోనే ఇక్కడ నివసించే ఇండ్లు లేని వారందరికీ ఇండ్ల స్థలాలిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. త్వరలోనే మాతాశిశు కేంద్రాన్ని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ స్థలానికి మారుస్తున్నామని, నాలుగెకరాల స్థలంలో 600 పడకల దవాఖానను నిర్మించనున్నామని, ఇందులో 300 పడకలు మాతాశిశు కేంద్రానివి కాగా, మరో 300 పడకలు జనరల్ దవాఖానకు ఉంటాయన్నారు. ఆరు హామీలలో కొన్నింటిని అమలు చేశామని, రైతుబంధు త్వరలేనే అందరికీ అందుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేశ్, మాజీ చైర్ పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు బొలిశెట్టి సునీత, మాదంశెట్టి సత్యనారాయణ, వేములపల్లి సంజీవ్, బానేశ్, పోరెడ్డి రాజు, కాంగ్రెస్ నాయకులు పూదరి తిరుపతి, తూముల నరేశ్, పెంట రజిత, కిషన్, తిరుపతి, భీమయ్య, తదితరులున్నారు.

తాగునీటి ఎద్దడి నివారిస్తాం

శ్రీరాంపూర్, మార్చి 9 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పేర్కొన్నారు. శనివారం 15వ వార్డు సంఘమల్లయ్యపల్లె, 16వ వార్డు ఆర్కే 6 గుడిసెలు, శ్రీరాంపూర్ హిమ్మత్ నగర్‌లో అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. నస్పూర్ పరిధిలో రూ.4.3 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి శంకు స్థాపన చేసి పనులు ప్రారంభించారు. హామీలు నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిల్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి సుధాకర్, కౌన్సిలర్లు తెనుగు లావణ్యాదేవేందర్, బొతు లక్ష్మి, పూదరి కుమార్, నాసర్, బెడిక లక్ష్మి తదితరులున్నారు.

ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే

దండేపల్లి, మార్చి 9 : దండేపల్లి మండలంలోని కాసిపేటకు చెందిన నల్లెల మల్లయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2లక్షల ఎల్వోసీ పత్రాలను వారి మల్లయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గడ్డం త్రిమూర్తి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మంచిర్యాలటౌన్, మార్చి 9: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావుకు అంబేద్కర్ మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వయసు పైబడి పనిచేయలేని స్థితిలో ఉన్నవారి స్థానంలో వారి కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జీలు ఉన్న కార్మికులను డ్రైవర్ పోస్టుల్లోకి తీసుకుని, అందుకు తగిన వేతనాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు భానేశ్, నర్సయ్య, నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

కార్మికులపై వేధింపులు మానుకోవాలి

- ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు

శ్రీరాంపూర్, మార్చి 9 : శ్రీరాంపూర్ ఏరియాలో అధికారులు కార్మికులపై వేధింపులు మానుకోవాలని ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు జేట్టి శంకర్‌రావు డిమాండ్ చేశారు. శనివారం శ్రీరాంపూర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. గనులు, డిపార్ట్‌మెంటులు, ఓసీపీల్లో జరిగే ప్రమాదాలకు కార్మికులను బాధ్యులను చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారులు సొంత ఎజెండాతో పనులు చేయంచరాదన్నారు. ట్రామర్ మున్సిలను బాధ్యులగా టబ్ హుక్స్, డీ లింక్స్ ప్రతి షిఫ్టులో చేయాలంటూ చెక్‌చేసి షిఫ్ట్ అండర్ మేనేజర్, ఈఈల ద్వారా కౌంటర్ సంతకం చేపించాలని సర్కులర్ జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎస్ఎల్‌యూ ఉద్యోగోన్నతిలో నిబంధనలను వ్యతిరేకిస్తున్నామన్నారు. వాహనం డ్యామేజ్ అయితే కార్మికులు సొంత ఖర్చులతో రిపేర్ చేయించాలనాడం అనడం అన్యాయమన్నారు. సీహెచ్‌పీలో కోల్ షాప్లింగ్ మజ్దూర్‌లు, సెల్ ఫోన్ వాడకుడదని ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. కార్మికులకు సెల్ ఫోన్ ద్వారా ఆదేశాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇలాంటి విధానాలను మానుకోవాలన్నారు. ప్రమాదాల్లో గాయపడిన కార్మికులు పూర్తిగా నయం కాకుండానే విధులకు హాజరు కావాలని ఆదేశించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా కార్మికులపై వేధింపుల మానుకోవాలని, లేదంటే ఆందోళన చేపడుతాని తెలిపారు.

కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు

శ్రీరాంపూర్ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో అధికారులు

శ్రీరాంపూర్, మార్చి 9 : శ్రీరాంపూర్ ఏరియాలోని కాలీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపునకు శనివారం యాజమాన్యం కౌన్సెలింగ్ నిర్వహించింది. శ్రీరాంపూర్ కాలనీలో సీఈఆర్ క్లబ్‌లో జీఎం పురుషోత్తంరెడ్డి, డీవైజీఎం అరవిందరావు, ఏరియా ఇన్‌చార్జి ఈఈ డీవీ రావు పాల్గొని 119 మంది కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించి క్వార్టర్లు అలాట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం రాజేశ్వర్‌రావు, రాజు, సివిల్ ఈఈ గుండే రావు, సీనియర్ పీవో రణదీప్‌గౌడ్, సంతన్, పాల్ సృజన్, ఆజ్మీరా రమేశ్ సీనియర్ అసిస్టెంట్ లక్కాకుల శ్రీధర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, మార్చి 9: మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో కరెంటు తీగలపై పెరిగిన చెట్ల కొమ్మలను కొట్టివేస్తున్న కారణంగా ఈ నెల 10న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ మంచిర్యాల ఏడీఈ రేగుంట స్వామి తెలిపారు. రాంనగర్, ఎల్ఐసీ కాలనీ, ఐబీ ఏరియా, రెడ్డికాలనీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏసీసీ సబ్‌స్టేషన్ పరిధిలో ..పట్టణంలోని ఏసీసీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ నెల 10న ఉదయం 9 గంటలనుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రేగుంట స్వామి తెలిపారు. ఏసీసీ సబ్‌స్టేషన్ పరిధిలో ఏసీసీ, హైటెక్ కాలనీ, మారుతీనగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

లక్షెట్టిపేట, మార్చి 9: 33కేవీ మెయిన్ లైన్ సంబంధించి అత్యవసర మరమ్మతుల కారణంగా లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

కన్నెపల్లి, మార్చి 9 : మండలంలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా జన్కాపూర్, కన్నెపల్లి, భీమిని , నాయకుని పేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ బాపు శనివారం తెలిపారు.

వేమనపల్లి, మార్చి 9 : నీల్వాయి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నీల్వాయి, మామడ, కల్మలపేట, కేతనపల్లి, ముల్కలపేట, రాజారాం, వేమనపల్లి, ఒడ్డుగూడెం, సుంపుటం, జాజులపేట, ముక్కిడిగూడెం, కల్లంపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దీక్షిత్ తెలిపారు.

గ్రంథాలయంలో వసతులు కల్పించాలి

వినతి పత్రాన్ని అందించిన భీమారం యువకులు

భీమారం, మార్చి 9: మండలం కేంద్రంలోని గ్రంథాలయంలో వసతులు కల్పించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి వినతి పత్రాన్ని యువజన నాయకులు అందించారు. విద్యుత్ సౌకర్యం, కుర్చీలు, టేబుళ్లు, సరైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. పోటీ పరీక్షల దృష్ట్యా వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తంగనపల్లి అరుణ్ కుమార్, ఆర్కాలా రమేశ్, మెండ మల్లేశ్, నూతి నగారాజు, రాము, సిరిపురం మధూకర్, వేముల రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో ఉచిత శిక్షణ

మంచిర్యాల అర్బన్, మార్చి 9 : జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా బాక్సింగ్ సెంటర్‌లో బాక్సింగ్ నేర్చుకోవాలనుకున్న వారు జడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో గల ఖేలో ఇండియా సెంటర్‌లో సంప్రదించాలని డీవైఎస్వో కీర్తి రాజ్‌వీరు ఒక ప్రకటనలో కోరారు. ఉదయం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకు, సాయంత్రం నాలుగున్నర నుంచి ఏడు గంటల వరకు ఉచిత శిక్షణ తరగతుల కోసం 8 నుంచి 20 సంవత్సరాల వయస్సు గల బాల, బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రాజేశ్ (99635 39234)ను సంప్రదించవచ్చని తెలిపారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

కాసిపేట, మార్చి 9 : బెల్లంపల్లి అటవీ శాఖ ఆధ్వర్యంలో